ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74063.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	విడిగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు. 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఉదయం ★★ Regd: A-309.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం॥ 12 నెలలు	,,	3-00
కంపెనీలు పెండరు కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 3 సంచిక 35 ★ సికిందరాబాద్, 7-11-1962 బుధవారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

లడక్ ప్రాంతంలో అత్యంత కీలక వైమానిక స్థావరం చుసుల్‌ను కబళించడానికి చైనా వ్యూహం

న్యూఢిల్లీ, నవంబర్ 6 (పి.టి.ఐ.)

లడక్‌లోని చుసుల్ విమానాశ్రయాన్ని ఆక్రమించుకొనడానికి చైనా పథకం వేస్తున్నట్టు కనిపిస్తున్నది. చుసుల్‌కు కొలది మైళ్ళ సమీపానికి చైనా అదనపు బలాలు చేరుకొన్నట్టుగా తెలుస్తున్నది.

ప్రపంచంలో అత్యున్నతమైన విమానాశ్రయం ఇది.

వేఫాలోని సుబాన్సిరి డివిజన్‌లో కొంతమంది చైనీయులను భారత గస్తీ దళం ఎదుర్కొన్నది, తత్ఫలితంగా ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈదర్యంలో మన సేనలకు ఎట్టి నష్టం వాటిల్లకుండానే చైనీయులకు మన గస్తీదళం జవాబు కలుగజేసింది.

మక్‌మహాన్ రేఖకు దక్షిణాన పది నన్నెండు మైళ్ళ దూరంలో ఈ సంఘర్షణ జరిగినట్టు తెలుస్తున్నది. ఈ సంఘర్షణ స్థావరాల మధ్య జరిగినది గస్తీ దళాలమధ్య జరిగిందే నని రక్షణశాఖ ప్రతినిధి వివరించారు. సుబాన్సిరి డివిజన్‌లో దక్షిణాన చైనీయులు మక్‌మహాన్ రేఖను దాటడం ఇదే ప్రథమం.

వాలంగ్ సమీపంలో చైనీయుల తరిమివేత

లోహిట్ డివిజన్‌లో వాలాంగ్‌కు సమీపాన గల భారత స్థావరాలలో ఒకదానిని చేరకుండానికి చైనీయులు యత్నించగా భారత దళాలు కాల్పులు జరిపి వెనుకకు తరిమి వేశారు

(బహ్మపుత్రకు ఉపనది అయిన లోహిట్‌కు పశ్చిమ భాగంలో ఈ సంఘటన జరిగినట్టు కనిపిస్తున్నది. వేఫాలోని లోహిట్ సరిహద్దు డివిజన్‌లో పూర్తిగా తూర్పున ఈ ప్రదేశం ఉన్నది. లోహిట్ ఉపనదిని కిటుటువద్ద చైనీయులు దాటి ఉండవచ్చు. తొలి దళంలోనే కిటుటస్థానం వద్దనే మైన విషయం పాఠకులకు విదితమే.

తవాంగ్‌లో యథాతథం

తవాంగ్ (పాంతంలో పరిస్థితి యథాతథ గానే ఉన్నది. చైనీయులు ఇంకా జంగ్ సమీపంలోనే ఉన్నారు. ఆకాంతంలో స్వాధీనం చేసుకొన్న స్థావరం నుంచి వారు వెనుకకు వెళ్ళిపోయారు.

దైఖాతానుంచి భారత పాక్ సరిహద్దు దళాల ఉపసంహరణ

జల్ పాయిగురి, నవంబర్ 6 (యు.ఎన్.ఐ.) జల్ పాయిగురిజిలాలోని దైఖాతానుంచి భారత పాకిస్తాన్ దేశాల తమ సరిహద్దు దళాలను ఉపసంహరించుకున్నట్టు వేడిక్కడ విశ్వసనీయంగా తెలిసినది.

ఉభయపక్షాలు (తన్విన కందకాలను పూడ్చేశారు నివాదప్రాంతంలో ఉత్పత్తి అయిన జనమును ఉభయదేశాలు సమంగా పంచుకొన్నాయి.

నవంబర్ 2వ తేదీ నాడు జల్ పాయిగురి సమీపంలోని అస్సాంలో ఉభయ దేశాల జిల్లా అధికారులు సమావేశమై బుదుక్కొన్న నిర్ణయం ప్రకారం ఈ చర్యగైకొన్నారు.

చౌఎన్-లైతో పాక్ రాయబారి చర్చలు

పెకింగ్, నవంబర్ 6 (రాయిటర్) పెకింగ్‌లో పాకిస్తాన్ రాయబారి నేడు చైనా (ప్రధాని చౌఎన్-లైని కలుసుకొని చర్చలు జరిపారు

"ఖచ్చితమైన సమాధానమివ్వాలి"

చైనా బెదిరింపు

పెకింగ్, నవంబర్ 6 (రాయిటర్) సరిహద్దులో క్లిష్ట పరిస్థితి నివారణకై గత మాసంలో తాను చేసిన మార్దవలు స్పష్టమైన సమాధానం పంపాలని కోరుతూ ఇండియాకు చైనా నేడు ఒక లేఖ (వాసింది.

గత నెల 26 వ తేదీన ఇండియా వ్రాసిన లేఖకు సమాధానంగా చైనా ఈ లేఖ వ్రాసింది. ఇండియా లేఖలో పాటు చైనా సమాధానాన్ని కూడా నవచైనా వార్తాసంస్థ (పకటించింది.

సంప్రదింపులకు ఆస్కారంలేకుండా ఇండియా యే చేసినదని మొదట చాడిక ఇండియా యే పూనుకున్నదని ఈ లేఖలో చైనా ఆరోపించింది

వాలాంగు ప్రాంతంలో చైనాదళాలపై ఈ నెల 4 వ తేదీలో భారత దళాలు 19 లక్షణంకు తక్కువ జనసమూహాన్ని కలుగజేయలని చైనా సరిహద్దు రక్షణ దళాల వార్తలను ఇది పేర్కొన్నది.

టిబెట్ తూర్పు ప్రాంతంలో నిన్న ఒక భారత గుడ్డారి విమానం విహరించిందని కూడా ఈ వార్త సంస్థ ఆరోపించింది.

వేతనంలో 10 శాతం తగ్గించుకోడానికి గవర్నర్ నిర్ణయం

(ఆంధ్రభూమి (పతినిధి)

హైదరాబాదు, నవంబర్ 6

దేశంలో అత్యవసర పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. యం. శ్రీనగేష్ తన వేతనంలో పది శాతం తగించుకొన్నారని అత్యవసర పరిస్థితి కొనసాగినంత కాలం యీ కోత అమలులో వుంటుందని రాజ్‌భవన్‌నుంచి నేడు వెలువడిన పత్రికా (పకటన పేర్కొంటున్నది.

జనరల్ శ్రీనగేష్ మొదట అస్సాం గవర్నర్‌గా నియమితులైనప్పుడు వేతనంలో ఐచ్ఛికంగా పది శాతం తగ్గించుకొన్నారు. అది కాకుండా యిప్పుడు అదనంగా మరో పది శాతం తగ్గించుకొన్నారు.

రాజ్‌భవన్‌లో అన్ని ఖర్చులను తగ్గించాలని కూడా గవర్నర్ సంకల్పించారు

రాజ్‌భవన్‌లోని యావన్మంది అధికారులు సిబ్బంది తమ జీతాలనుంచి విరాళాలు యిచ్చారు దేశరక్షణ నిధికి యథాశక్తి తోడ్పడే నిమిత్తం వారు ప్రతినెలలో విరాళాలు యిస్తారు

టిటోకు ప్రధాని నెహ్రూ లేఖ

బెల్గ్రేడ్, నవంబర్ 6 (రాయిటర్) చైనా ఇండియా సరిహద్దు పోరాటం పై (ప్రధాని నెహ్రూ వద్దనుంచి అధ్యక్షుడు టిటోకు లేఖ వచ్చినట్టు టాంజుగ్ వార్తా సంస్థ (పకటించింది



జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రులు నవంబర్ 5వ తేదీ నాడు కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రితో సమావేశం జరిపి నప్పటి దృశ్యం.

క్షేత్రదానం ఇవ్వడానికి వృద్ధురాలి తహతహ

కలకత్తా, నవంబరు 6 యు.ఎన్.ఐ. హౌరాజిల్లా (గామానికి చెందిన 80 సంవత్సరాల వృద్ధురాలు తన 80 ఎకరాల పొలాన్ని ఉపసంహరించుకోవలసి వచ్చినందుకు తన పైన తన కళ్లను దాన చిహ్నానికి సిద్ధపడినది.

పశ్చిమ బెంగాల్ కాంతియ కక్షణ కమిటీకి ఆమె ఈ దానాన్ని స్వాధీనం చేసినది.

కమిటీ అధ్యక్షుడు శ్రీఅతుల్య ఘోష్ కు (దానిని ఒకలేఖలో తమ ఉద్దేశాన్ని (తెలిపేటు పాటరవ అమె కోరినది. కాని ఆమె తన్నేతి తంచలేనందున ఆమె విధానాన్ని (పకటించినది.

విదేశాలలోని భారత సేనలను తిరిగి రప్పించే సూచన

అక్కరాక్యాసమితి నవంబర్ 6 ఎ పి అక్కరాక్యాసమితి కాంగో, మధ్య ప్రాచ్య దళాలలోని భారత సేనలను కైరో దురాక్రమణను పరిహరించే నిమిత్తం ఉపసంహరించుకోవలసి వచ్చినపుడు ఇండియా ఉపాధ్యక్షునికి అవిరి కారికంగా తెలిపినట్టుగా వార్తలు ఇక్కడ వర్గాలలో ఉన్నాయి.

సమితి కార్యదర్శి ఉథాంట్‌తో ఈ విషయం పరిస్థితి లేదని అధికార ప్రతినిధి నేడొక ప్రకటన చేసారు

సమితి కాంగో లోని మధ్య ప్రాచ్యంలోను శాంతి స్థాపనకై నిలిపిన దళాలలో భారత సేనలే అధిక భాగం కాంగోలోనే 5700 మంది భారత సైనికులున్నారు.

సమితి కాంగో సలహా సంఘ సమావేశం సందర్భంలో భారత ప్రతినిధి శ్రీ బి.యస్. చక్రవర్తి నేడు ఉథాంట్‌ను కలుసుకొన్నారు. కాని కాంగో నుంచి ఇండియా సేనలను ఉపసంహరించే విషయం కాదేమీ (పస్తావించ లేదనీ శ్రీ చక్రవర్తి స్పష్టం చేశారు.

మీనన్‌ను పూర్తిగా తొలగించాలని ప్రధానికి అభ్యర్థన

18 మంది కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యుల లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 6 (పి.టి.ఐ.)

శ్రీ కృష్ణమీనన్‌ను మంత్రి వర్గం నుండి పూర్తిగా నిష్క్రమించవలసినదిగా కోరాలని (ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యులు 24 మంది లో నుంచి సుమారు 18 మంది నేడు ఒక లేఖ పంపారు.

ఈ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల కాంక్ష చర్య ఫలితం లేవు ఉదయం (పధాని నెహ్రూ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినప్పుడు తెలవచ్చు. లేవు సాయంకాలం పార్లమెంటరీపార్టీ కూడా సమావేశం జరుపనున్నది

మీనన్ రాజీనామా

శ్రీ కృష్ణమీనన్ అక్టోబర్ 30 వ తేదీనాడే మంత్రివర్గం నుంచి రాజీనామా ఇస్తూ (ప్రధానికి లేఖ పంపారన్న విషయం కూడా నేడిక్కడ వెల్లడైనది. అంతకు నాలుగు రోజులముందు మౌఖికంగా ఆయన రాజీనామా సంకల్పాన్ని తెలియపరిచారట.

శ్రీ మీనన్ రాజీనామా లేఖపై పరిధాని గెకొన్న చర్య ఆయన మీనన్ నుంచి రక్షణశాఖను తమపరం చేసుకొని రక్షణ ఉత్పత్తులశాఖను మాత్రం ఆయన

[మిగతా 6వ పేజీలో]

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి

జాతీయ రక్షణ నిధి

నిన్నటికి వసూలైన మొత్తం

రూ. 37,418-89

ఏదీ మీ విరాళం?

మీ విరాళాన్ని వెంటనే పంపి దేశంపట్ల మీ ధర్మాన్ని నిర్వర్తించండి

6వ తేదీవరకు వివరాలు 4వ పేజీలో

అత్యవసర పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రణాళికలో సర్దుబాట్లు

కేటాయింపులలో కొన్ని మార్పులు సంభవమని ముఖ్యమంత్రి సూచన

హైదరాబాదు, నవంబరు 6

ప్రస్తుత దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర తృతీయ ప్రణాళికలోని కేటాయింపులలో కొన్ని సర్దుబాట్లు చేయవలసి ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడ సూచించారు.

అయితే ప్రణాళిక పెట్టుబడి మొత్తాన్ని మాత్రం తగించడం పస్తుతానికి లేదనికూడా ఆయన అన్నారు.

ఢిల్లీలో జాతీయ అభివృద్ధి మండలి సమావేశానికి పోజరై ముఖ్యమంత్రి ఇక్కడికి తిరిగి వచ్చిన సందర్భంలో గ్రీన్‌లాండ్స్‌లో పత్రికా విలేకరులతో మాటాడుతూ పై విషయాలను తెలియచేసారు.

పాఠశాలల కార్మాణం, రోడ్ల నిర్మాణం మొదలైన పథకాలు మాత్రం నిరంతరాయంగా మామూలుగా కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే

(మిగతా 6వ పేజీలో)

బూట్ పాలిష్ ద్వారా నిధి సేకరణ

కపూర్‌తలా నవంబర్ 6 (పి టి ఐ) మహారాజాగారి ఇంట్లో పనిచేస్తూ ఉన్న 73 సంవత్సరాల వృద్ధుడు జాతీయ రక్షణనిధికి విరాళాల సేకరించడానికి గాను బూట్ పాలిష్ వృత్తిని అవలంబించాడు ఆయన పేరు సర్దార్ జవాల్ సింగ్ బూట్ పాలిష్ చేయడం ద్వారా తన్నిచ్చిన డబ్బులో తన సంచయనలో నుంచి 100 రూపాయలు కలిపి నవంబర్ 14వ తేదీనాడు ఆయన (ప్రధానికి పంపుతారట.

సర్వయాగం

ఆరుద్ర

పాలూ పంచదీలా పోసి పెంచిన పాములు
వీలు చూసుకుని వేళాయి కాట్లు
విజృంభించండి ఒక్కసారిగా
విరక్కొట్టండి వాటి నడుములు

కృతఘ్నుల్ని క్షమించకూడదు
శతఘ్నుల్ని దట్టించి ముట్టించండి
దర్పంతో కార్పణ్యం పడగ విప్పిన సర్పాలను
అర్పించాలి అగ్నిహోత్రానికి

హేమ రాశులతో హోమగుండం నిర్మించాలి
సామదానోపాయాలు సఫలం కాలేదు
మిత్రభేదం మన రక్తంలోనే లేదు
శత్రువుల్ని దండోపాయంతోనే నిర్జించాలి

చిన్నమెత్తు బంగారమైనా చాలు
చీనా వాడి పాలిట అదే పిస్తోలు
నమ్మించి ద్రోహంచేసే నాగుపాములు స్వాహా
నీచంగా కాటువేసిన త్రాచుపాములు స్వాహా

భారత కమ్యూనిస్టు పార్టీలో ముసలం

చైనాను దురాక్రమణదారని అన్నందుకు సెక్రటేరియట్ నుంచి సుందరయ్య, జ్యోతిబాసు రాజీనామా

న్యూఢిల్లీ, నవంబర్ 6 (పి.టి.ఐ.)

భారత కమ్యూనిస్టుపార్టీ (ప్రముఖ సభ్యులు శ్రీయుతులు జ్యోతిబాసు, పి. సుందరయ్య, హరికిషన్ సింగ్ సుర్జిత్ ముగ్గురూ పార్టీ సెక్రటేరియట్‌కు రాజీనామా చేసినట్టు అధికారికంగా తెలియవచ్చింది.

నేషనల్ కౌన్సిల్ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినప్పుడే వారు తమ రాజీనామాల సమర్పించగా కౌన్సిల్ ఆమోదించింది.

అయితే రాజీనామాలు ఇచ్చినట్టుగా (పకటించడాన్ని ఈ రాజీనామాలపై కౌన్సిల్ ఆమోదాన్ని నిలుపుదల చేసి నప్పటికి ఈ విషయాన్ని పార్టీ శాఖలకు తెలపడం జరిగింది.

వీరి స్థానాలలో కొంతకాలంవరకూ ఎవరినీ నియమించడం జరగదని, ఇంకా మిగిలి ఉన్న అరుగురు సభ్యులే సెక్రటరియట్ కార్యకలాపాలు

(మిగతా 6వ పేజీలో)

30 మంది సభ్యులతో ప్రధాని అధ్యక్షుడుగా జాతీయ రక్షణ మండలి

న్యూఢిల్లీ, నవంబర్ 6 (పి.టి.ఐ.)

(ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనటానికిగాను (ప్రధాని నెహ్రూ అధ్యక్షుడుగా 30 మంది సభ్యులతో ఉన్న కార్యనిర్వాహక అధికారి జాతీయ రక్షణమండలిని నేడు స్థాపించారు. దేశ రక్షణకు (ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సంబంధంకల అంశాలపై కేంద్ర (ప్రభుత్వానికి ఈ మండలి సలహాలనిస్తుంది.

ఈ మండలిలో కేంద్ర మంత్రివర్గపు అత్యవసర వ్యవహారాలకమిటీ సభ్యులు మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బెంగాల్, కాశ్మీర్ ముఖ్యమంత్రులు మూడు సేనల అధిపతులు నలుగురు రిటైర్ సైన్యాధికారులు జనరల్ రాజేంద్ర సింహాజీ, జనరల్ తిమ్మయ్య, వైస్ అడ్మిరల్ ఆర్.డి. కటారి, లెఫ్టినెంట్ జనరల్ ఎస్. పి సి థోరట్ సభ్యులుగా ఉంటారు

ఈమండలిలో అధికార సభ్యులుగా ఈదిగువ వారు ఉంటారు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీదామోదరం సంజీవయ్య, పి.సి.సి కోశాధికారి శ్రీఅశోక్ మెహతా శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ ఖండూభాయి దేశాయ్ శ్రీజనరల్ టాటా, పాటియాలా మహారాజా (పభుత్వ మాజీ (పధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. పిళ్లై.

ఈదిగువ వారు అధికార సభ్యులు: (పధాన కార్యదర్శి శ్రీఆర్.కె. నెహ్రూ మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా రక్షణ కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి యూనివర్సిటీ విద్యాలయ సంఘాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్ కోఠారి, డాక్టర్ సూరి భగవంతం

సభ్యుల పేర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

(పధాన మంత్రి అధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ గుల్జారీలాల్ నందా. శ్రీ టి. టి. కృష్ణమాచారి. శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ కాశ్మీర్ (పధాని బక్షీ గులాం మహమ్మద్ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ (పతాప్ సింగ్ కైరాన్. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి చవాన్ ఉత్తర (పదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్త, బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ సాయుధ దళాల అధిపతి జనరల్ థాపర్, నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ ఎస్. పోమన్, వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ఎ. ఎం. ఇంజినీర్, జనరల్ రాజేంద్ర సింహాజీ, జనరల్ తిమ్మయ్య, వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి, లెఫ్టినెంట్ జనరల్ థోరట్ శ్రీ దామోదరం సంజీవయ్య, శ్రీ అశోక్ మెహతా, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ ఖండూభాయ్ దేశాయ్, జనరల్ హెచ్ టాటా పాటియాలా మహారాజా శ్రీ ఎస్. ఆర్ పిళ్లై శ్రీ ఆర్. కె. నెహ్రూ శ్రీ ఎస్. ఎస్ ఖేరా, శ్రీ పి. టి. పుల్లారెడ్డి, డాక్టర్ డి. యస్. కోఠారి, డాక్టర్ ఎస్. భగవంతం.

విధులు

ఈ మండలి విధులు ఇవి:

1. ఎప్పటికప్పుడు జాతీయ రక్షణ పరిస్థితిని, సమస్యలను పరిశీలించి పభుత్వానికి సలహా లివ్వడం.
2. దురాక్రమణ దాడులను (పతిఘటించడానికి జాతిని అయత్త పరచడం, మార్గదర్శకత్వం వహించడం.
3. జాతీయ రక్షణ కార్యక్రమాలలో పజా భాగస్వామ్యానికి గాను అవసరమైన చర్యలను గురించి పౌరుల సహకారానికి సలహాలివ్వడం.
4. దురాక్రమణను వ్యతిరేకంగా పోరాటం సాగించడంలో పభుత్వానికి ఉండే ఇతర చర్యలనుగురించి పభుత్వానికి సలహాలివ్వడం.

మండలిలో సభ్యత్వం లేని ఇతర ముఖ్యమంత్రులందరు మండలి సమావేశం జరిగిన సమయానికి ఢిల్లీలో ఉన్నట్టయితే సమావేశంలో పాల్గొంటారు

ఎర్రగడ వద్ద ఇండియా వ్యతిరేక నినాదాలు చేసిన ఇద్దరి అరెస్టు

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాదు, నవంబరు 6

భారత దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారన్న నేరంపై, ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి వద్ద నిన్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసారు.

అటువంటి నినాదాలు చేయవద్దని వారించిన ఇద్దరు పోలీసులను వారు కొట్టారని కూడా పోలీసులు తెలిపారు

వీరపత్నుల సాహసయాత్ర

నేఫా నవంబరు 6 యు ఎస్ ఐ నేఫాలోని ముందు (పాంతాలలో ఉన్న అస్సాం రైఫిల్ మెన్ దళ సభ్యులకు చెందిన సుమారు రెండు దళముల స్త్రీలు పిల్లలు దట్టమైన అడవుల గుండా మార్గమధ్యన వర్షత (పాంతంలోనూ పెక్కు రోజులు పయనం కొనసాగించి శాంతిదళకన సురక్షిత (పాంతానికి తరలివచ్చిన హృదయాద్రిగ్న వార్త తెలియ వచ్చింది,

ఆకస్మాత్తుగా అధిక సంఖ్యలో చైనీయులు ఈ స్థావరాలపై విరుచుకు పడగానే మన సైనికులకు చెందిన స్త్రీలు. పిల్లలూ వెనుకకు పయనం

[మిగతా 6వ పేజీలో]

అత్యవసర చట్టములు

1.	హైదరాబాద్ గ్రామ పంచాయతీ చట్టము 1956 సవరణలు మరియు నిరసమావళితో సహా	రు. 3.50
2.	హా॥ పశువుల మరియు పశువ్యాధుల చట్టము	రు. 1.50
3.	ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతముల గరిష్ట భూపరిమితిచట్టము రూల్సు-1961	రు. 1.50
4.	ఆంధ్రప్రదేశ్ పంచాయత్ సమితి మరియు జిల్లా పరిషత్ చట్టము ...	రు. 0.90
5.	ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (అదనపుశిస్తు విధింపు) చట్టము 1962 ...	రు. 1.00
6.	—డిటో— (ఇంగ్లీషు) ...	రు. 2.00

పోస్టేజి అదనం-కొత్త (పతులు మాత్రమే గలవు

(ప్రకాశకులు:

జయభారత్ బుక్ డిపో

ఆర్యసమాజ్ మందిర్ సుల్తాన్‌బజార్ హైదరాబాద్

పంచాంగం

బుధవారం
7-11-1962

శ్రీ శుభకృత్ సంవత్సర కార్తీక శుద్ధ దశమి రాత్రి 8-10 వరకు. శతభిష నక్షత్రం 5-52 వరకు. వర్జ్యం రాత్రి 11-48 మొదలు 1-11 వరకు.

వ్యాపారస్తులకు:- వెండింగారాలు మంచి. పత్రికలు మంచి. మూలికలు మంచి. పొగాకు పెరుగుదల

రైతులకు:- ఉదయం దున్నుటకు బాగు. కుమంచిది కాదు మధ్యాహ్నం నెయ్యిబాటుటకు, పశువులు కొనుటకు అనుకూలము

మంచిపిల్లలు - వర్షియా చాలకు, స్థిరాస్తి, పరిశ్రమ చాలకు, డబ్బు లావాదేవీలకు, అధికారులను చూచుటకు, పెళ్లిళ్లు, లైసెన్సులుపొందుటకు, వ్యాపారవృద్ధికి మూలధన ఉద్యోగములో చేరుటకు, అగ్రిమెంట్లకు, స్త్రీ సమస్యకు అనుకూలము.

అదృష్టసంఖ్యలు:- 3-5-8.

ఆంధ్రభూమి

బుధవారం 7 నవంబరు, 62

చైనా నియంతల కుట్ర: మన కర్తవ్యం

లద్దాక్‌లోని దౌలత్‌బేగ్ స్థావరం కత్రి వశమైనది. కొద్దిదినాల క్రితమే మనసేవకులక్కడనుండి తిరోగమించినట్లు అధికారులు మొన్న ప్రకటించారు. కారకోరమ్ కనుమ సమీపంలో ఉన్న ఆ ప్రదేశం చైనీయుల హస్తగతమైతే, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌కు వెళ్ళడానికి చైనీయులకు దక్కనిరహదారి ఏర్పడింది. ప్రస్తుతం చైనాకూ పాకిస్తాన్‌కూ ఉన్న సరిహద్దు సంఘర్షణ అయితే, భారీ యెత్తు యుద్ధ సన్నాహాలను చైనా ఎందుకు చేస్తున్నది?

ఇప్పట్లో మన కర్తవ్యం ఏమిటి?

చైనా గురించిగాని, యితర కమ్యూనిస్టు దేశాలగురించిగాని మన పాలక వర్గానికి యింకా ఏమైనా భ్రాంతులు మిగిలి ఉంటే, వాటిని పూర్తిగా విసర్జించాలి మక్‌మోహన్-రేఖ అవతలకు చైనా తప్పికొట్టే వరకూ ప్రభుత్వం విస్మరించకూడదు. సంప్రదింపుల ప్రసక్తి అసలే ఎత్తుకోకూడదు మిత్రరాజ్యాల సహాయాన్ని సంపూర్ణంగా అర్థించి సర్వ సన్నాహాలూ చేయాలి అందుకను గుణంగా మన వైదేశిక విధానాన్ని మలచాలి. తటస్థ విధానం పేరిట యింకా తప్పులు చేయకూడదు. అమెరికా బ్రిటన్ లమంది ఆయుధాలు దప్పిచ్చి కొంటామని మిలిటరీ సహాయం అర్థించమని భీష్మించుకుని లాభం లేదు. దీర్ఘకాల యుద్ధానికి కావలసిన సమస్త ఆయుధాలనూ, విమానాలనూ పూర్తిగా డబ్బు చెల్లించి కొనుక్కునే స్వామిత్వ మనకు లేదు అలా ప్రయత్నిస్తే మన ఆర్థిక వ్యవస్థ యింకా యిరుకులో పడి ఎన్నో ఇబ్బందులకు లోనవుతాము. మిలిటరీ సహాయం స్వీకరించడం తప్పు కాకపోవడమే కాక అత్యవసరం కూడా.

కేంద్ర ప్రభుత్వం అంతవరకూ తనవిధానాలను మార్చుకున్నాక, కేంద్ర మంత్రి వర్గంలో సైతం కొన్ని మార్పులు చేయడం అవసరం. రక్షణ శాఖను ప్రధాని నెహ్రూ తీసుకున్నాక, దేశ ప్రజలలో బ్రహ్మాండ మైన సభరోసా వచ్చింది ఉత్సాహం వెల్లువగా పొంగింది. సగం మార్పునకే దేశం యింతగా ఉత్తేజితమైతే రక్షణకు సంబంధించిన శాఖలు యావత్తూ ప్రధాని తన చేతుల్లోకి తీసుకుంటే, ప్రజోత్సాహం ద్విగుణీకృత మవుతుంది కమ్యూనిస్టు భావాలు కలవారూ, చైనా వ్యవహారంలో తప్పుపడుగులు వేసి దేశాన్ని, ప్రజలనూ యీ స్థితికి తెచ్చారని పక్షపాతంగానో అకారణంగానో పేరు పడిన వారూ, వారు మంత్రి వర్గానికి దూరంగా ఉంటే గొప్ప దేశసేవ చేసిన వారవుతారు.

ఎంతటి త్యాగమైనా చేయడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు మిత్ర రాజ్యాల సంపూర్ణ సహాయం ఉంది కేంద్ర పాలకవర్గంలో కూడా మార్పులు వచ్చి కమ్యూనిస్టు సానుభూతి పరులు లేని సుసంఘటిత మైన మంత్రివర్గం ఉన్నదంటే ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలు సంతోషంగా భరించి ప్రభుత్వానికి అండగా కంచు గోడవలె నిలబడతారు అంతిమ విజయాన్ని సాధించే వరకూ దేశం విశ్రమించదు

మించుకోవాలని కుట్రపన్నారు నెఫా ప్రాంతం ఆక్రమణతో ఆగరని అస్సామ్‌లోని చమురు గనులపై కూడా కన్నువేశారని అభిజ్ఞ వర్గాల పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. చైనా శత్రువులు ఎక్కడవరకూ వచ్చి ఆగుతారు? మనం ప్రతిఘటించి తిప్పికొట్టే వరకూ ముందుకు పాగివస్తూనే ఉంటారని తేలిపోయింది. అంతర్జాతీయ కమ్యూనిజమ్ వాళ్ళ కండగా నిలుస్తున్నది. ఈ తరుణంలో చైనాకు చెకొస్లవేకియా ఆయుధాలను పరపరా చేస్తున్నదని వార్తలు వెలువడుతున్నాయి. మాస్కో ఆయుధాల సరయి ఉండనే ఉన్నది. కేవలం సరిహద్దు సంఘర్షణ అయితే, భారీ యెత్తు యుద్ధ సన్నాహాలను చైనా ఎందుకు చేస్తున్నది?

చైనా నియంతల కుట్ర: మన కర్తవ్యం

లద్దాక్‌లోని దౌలత్‌బేగ్ స్థావరం కత్రి వశమైనది. కొద్దిదినాల క్రితమే మనసేవకులక్కడనుండి తిరోగమించినట్లు అధికారులు మొన్న ప్రకటించారు. కారకోరమ్ కనుమ సమీపంలో ఉన్న ఆ ప్రదేశం చైనీయుల హస్తగతమైతే, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌కు వెళ్ళడానికి చైనీయులకు దక్కనిరహదారి ఏర్పడింది. ప్రస్తుతం చైనాకూ పాకిస్తాన్‌కూ ఉన్న సరిహద్దు సంఘర్షణ అయితే, భారీ యెత్తు యుద్ధ సన్నాహాలను చైనా ఎందుకు చేస్తున్నది?

ఇప్పట్లో మన కర్తవ్యం ఏమిటి?

చైనా గురించిగాని, యితర కమ్యూనిస్టు దేశాలగురించిగాని మన పాలక వర్గానికి యింకా ఏమైనా భ్రాంతులు మిగిలి ఉంటే, వాటిని పూర్తిగా విసర్జించాలి మక్‌మోహన్-రేఖ అవతలకు చైనా తప్పికొట్టే వరకూ ప్రభుత్వం విస్మరించకూడదు. సంప్రదింపుల ప్రసక్తి అసలే ఎత్తుకోకూడదు మిత్రరాజ్యాల సహాయాన్ని సంపూర్ణంగా అర్థించి సర్వ సన్నాహాలూ చేయాలి అందుకను గుణంగా మన వైదేశిక విధానాన్ని మలచాలి. తటస్థ విధానం పేరిట యింకా తప్పులు చేయకూడదు. అమెరికా బ్రిటన్ లమంది ఆయుధాలు దప్పిచ్చి కొంటామని మిలిటరీ సహాయం అర్థించమని భీష్మించుకుని లాభం లేదు. దీర్ఘకాల యుద్ధానికి కావలసిన సమస్త ఆయుధాలనూ, విమానాలనూ పూర్తిగా డబ్బు చెల్లించి కొనుక్కునే స్వామిత్వ మనకు లేదు అలా ప్రయత్నిస్తే మన ఆర్థిక వ్యవస్థ యింకా యిరుకులో పడి ఎన్నో ఇబ్బందులకు లోనవుతాము. మిలిటరీ సహాయం స్వీకరించడం తప్పు కాకపోవడమే కాక అత్యవసరం కూడా.

కేంద్ర ప్రభుత్వం అంతవరకూ తనవిధానాలను మార్చుకున్నాక, కేంద్ర మంత్రి వర్గంలో సైతం కొన్ని మార్పులు చేయడం అవసరం. రక్షణ శాఖను ప్రధాని నెహ్రూ తీసుకున్నాక, దేశ ప్రజలలో బ్రహ్మాండ మైన సభరోసా వచ్చింది ఉత్సాహం వెల్లువగా పొంగింది. సగం మార్పునకే దేశం యింతగా ఉత్తేజితమైతే రక్షణకు సంబంధించిన శాఖలు యావత్తూ ప్రధాని తన చేతుల్లోకి తీసుకుంటే, ప్రజోత్సాహం ద్విగుణీకృత మవుతుంది కమ్యూనిస్టు భావాలు కలవారూ, చైనా వ్యవహారంలో తప్పుపడుగులు వేసి దేశాన్ని, ప్రజలనూ యీ స్థితికి తెచ్చారని పక్షపాతంగానో అకారణంగానో పేరు పడిన వారూ, వారు మంత్రి వర్గానికి దూరంగా ఉంటే గొప్ప దేశసేవ చేసిన వారవుతారు.

ఎంతటి త్యాగమైనా చేయడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు మిత్ర రాజ్యాల సంపూర్ణ సహాయం ఉంది కేంద్ర పాలకవర్గంలో కూడా మార్పులు వచ్చి కమ్యూనిస్టు సానుభూతి పరులు లేని సుసంఘటిత మైన మంత్రివర్గం ఉన్నదంటే ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలు సంతోషంగా భరించి ప్రభుత్వానికి అండగా కంచు గోడవలె నిలబడతారు అంతిమ విజయాన్ని సాధించే వరకూ దేశం విశ్రమించదు

రాజకీయ పర్యావలోకనం

కమ్యూనిస్ట్ పార్టీ పేరు మార్చుకోకూడదా?

చైనా కమ్యూనిస్టులు తమ మాతృదేశంమీద దురాక్రమణ జరిపారని ఎత్తేలకు భారత కమ్యూనిస్టుపార్టీ మెజారిటీని చూచుకొని తీర్మానించింది

కమ్యూనిస్టుపార్టీ మాతృదేశపరిధులలో ఆ దేశపరిపాలకు మాత్రమే అవిర్భవించిన రాజకీయపార్టీ కాదు గనుక తదితర దేశభక్తుల లాగా అత్యవసర పరిస్థితులు యేర్పడినప్పుడు చైతంతకి మద్దతు నిర్ణయానికి రావటం సహజానికి పిరికి చాలాశమం పోని దేశం పరాధీనమై వున్నప్పుడైనా అయితే తమ అంతర్జాతీయ కమ్యూనిస్టు దృష్టితో యితర దేశభక్తులకు భిన్నంగా వ్యవహరించటానికి కొన్ని సానుకూలాలను వెతుక్కొంటాయి చైనా నీలుంచేది! కాని ప్రస్తుతం దేశంలో సమగ్ర ప్రభుత్వం అతి బలంగా యేర్పడివుండటంచేత అతి కష్టం మీద యీ ప్రపంచ మానవుల పార్టీ జాతీయ పరిధాన్లులవరకే కుంచించుకుపోవలసి వచ్చింది. పరిశీలనగా శాత పోయినప్పటికి జరిగిన సంఘటన కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యంత ప్రాధాన్యం కలిగిందని నిస్సందేహంగా చెప్పవచ్చు

ఈ నిర్ణయం లోతుల్లో జరగ లేదని భారత కమ్యూనిస్టుపార్టీ గత చరిత్రను పరిశీలిస్తే భారత పరిస్థితుల పేరం తమ సంప్రదాయాలలో నివసిస్తాయి. ఇందుకుగాను పార్టీ పత్రికలో కొంతమంది రాయకులు కూడా తదితర పత్రికా రాయి పత్రిక కూడా తదిద్వారమైన ధోరణిలో సంపాదకీయాన్ని ప్రకటించింది. ఈ విధంగా పార్టీ తీర్మానం చరిత్రాత్మకమైనదని పిమ్మటలేకపోవటానికి వేదు అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలను గురించి పాట పరోక్షంగా అర్థం చేసుకోవటం చాలా అవసరం

పోలియట్ రష్యా కృశ్చేవ్ కమ్యూనిస్టుభక్తుడే. చైనా (మావో) కమ్యూనిస్టుపార్టీకి మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నట్లు అందరికి తెలిసిన విషయమే. దీనికి కారణం కృశ్చేవ్ స్టాలిన్‌ను అంగీకరించక పోవటమే. ఈ విషయంలో అల్బేనియా కమ్యూనిస్టు పార్టీ కృశ్చేవ్ వాదాన్ని తిరోగమన వాదంగా తెగవాదించింది. దీనితో కమ్యూనిస్టు ఉద్యమంలో కలకలం రేగి పోయింది.

అయితే వర్తమాన రష్యా ఆర్థికంగా వైజ్ఞానికంగా ప్రపంచంలోనే మైన పురోభివృద్ధిని సాధించి ఉండటంచేత కృశ్చేవ్ వాదాన్ని ప్రపంచ కమ్యూనిస్టులు అంత తేలికగా తోసిపుచ్చలేకపోతున్నారు

రష్యా చైనాలలో సమానమైన అభిప్రాయభేదాలేవో పరిశీలిద్దాం.

స్టాలిన్ చెప్పినట్టు అంతర్జాతీయ కమ్యూనిజము సుస్థిరం కావటానికి పార్టీ ప్రభుత్వం యేర్పడ్డదేశాల ఆర్థికాభివృద్ధిని పటిష్టం చేయటానికి రష్యా తన యావత్తు శక్తిని వినియోగించాలని చైనా చెప్పుకున్నది అంతర్జాతీయ కమ్యూనిస్టు మూల సూత్రాలకు విరుద్ధంగా ప్రవర్తించే కమ్యూనిస్టు దేశాలపై సమ్మెటి పాటిని పూర్తిగా తెలిపే యాలని కూడా చైనా వాదం.

కమ్యూనిజాన్ని ఒక పద్ధతిగా వ్యతిరేకిస్తూ అటు పెటుబడిదారీ దేశాలతో

రెడ్డి పెద వెంకటరెడ్డి

కూడా చేరువవడి వుండే తటస్థ దేశాలు తమ దేశాలలో ఆర్థికాభివృద్ధిని విజయవంతంగా కొనసాగించటం ఇక ఆ దేశాలలో కమ్యూనిజానికి శాశ్వతంగా తిలోదకాలివ్వటమేనని చైనా విశ్వాసం. అందుచేత యీ అభిప్రాయాలపై చైనా ఎప్పటి నుంచో కన్నెర్రగా వుండన్న విషయం నిర్వివాదమైంది

అయినప్పటికి కృశ్చేవ్ చైనా వాదానికి వ్యతిరేకంగా అభిప్రాయాలను ఆ దేశాల అభివృద్ధికి అనేక విధాల సహాయపడుతూ వచ్చాడు. ఈ పద్ధతి వల్ల యీ దేశాలను పశ్చిమ దేశాలకు దాసులు కావలసిన పరిస్థితి వ్యతిరేకతతో ఆ దేశాలకు గట్టిగా ఎదురు నిలిపాడు. దీనివల్ల పశ్చిమ దేశాలవల్ల కమ్యూనిజానికి కలిగే ఆపత్తులను కూడా కొంతలో కొంత తగ్గించుకోగలిగాడు.

ఎంతకూ పోలియట్ రష్యాది పైచేయిగావటం వల్లనే చైనా పాలకులు రష్యాను యిరుకుపెట్టి శాంతియుత పోటీతత్వం ద్వారా సోషలిజం సాధ్యమనే సూత్రాన్ని విడనాడేట్టు చెయ్యాలన్న యెత్తు యెత్తారు. అయితే ఇప్పుడు ఆ పని రాజ్యమైన భారత భూభాగంమీద దురాక్రమణ అటి దురాక్రమణకు పాల్పడటంతో రష్యా చేతు తీర్మానించి తోసటంతో చైనా వాదమే చేతు పై చెయ్యిఅయి కమ్యూనిస్టు ప్రపంచమంతా చాడాపు ఎక్కటాటిమీదకు వచ్చింది. అలిన రాజ్యాలకు రష్యా సహాయం చేయకుండా చేతు తిరోగమనం పనించింది.

పశ్చిమ రాజ్యాలకాయి చైనా దురాక్రమణను నిరోధించటానికి భారతదేశానికి అండగావచ్చి నిలబడటంతో చేతు ప్రపంచం రెండేరెండు బాటాలుగా వున్నట్టు స్పష్టమౌతోంది.

ఇటువంటి పరిస్థితిలో భారతకమ్యూనిస్టుపార్టీ చైనా దురాక్రమణ చర్యను గర్హించిందిగనుక ఆనందుకవచాలా ప్రాముఖ్యాన్ని సహించింది. అయితే చైనా దురాక్రమణను అనుసరించి అంతర్జాతీయ కమ్యూనిస్టులు వ్యవహరిస్తున్నప్పుడు వారి చర్యలను భారత కమ్యూనిస్టులు తమ తీర్మానంలో ఖండించటమే సరియైనదగువిధంగా నిర్ణయించటం విషయం. అందుచేత కమ్యూనిస్టుల చర్యలు ఇప్పటికే అనుకూలాన్నదేనగాని భారతీయులనే సంశయించటం జరుగుతోంది.

ఈ సంశయాలన్నీ తొలగిపోయి మన కమ్యూనిస్టులు మాతృదేశభక్తులుగా నిర్వహించగలరని చైనా ఖండించటానికి తోడుగా అంతర్జాతీయ కమ్యూనిస్టులను కూడా ఖండించాలి.

ఈ రెండు పనులూ జరిగితే ఒక మన కమ్యూనిస్టులకు భారత కమ్యూనిస్టు పార్టీ అనే పార్టీ పేరు అనవసరమౌతుంది. అప్పుడు యీ దేశ సరిహద్దుల లోపలనే తమ కార్యక్రమాలను సవరించుకొని అందరు అనుగుణమైన జాతీయపక్షంగా పేరొక పేరు పెటుకోవటం అవసరం. ఇంత జరిగినతర్వాతగాను కమ్యూనిస్టులను భారతీయులు నిర్వహించరు. అటువంటి విశ్వాసాన్ని కోరితే యీ పనులన్నీ పీరు చేయక తప్పదు.

దేశం నలుమూలల నుండి విరాళాల పరంపర

చైనా దురాక్రమణ పూర్వరంగమయిన జాతీయరక్షణ నిధికి యిచ్చిన పిలుపుకు స్పందించి ప్రధాని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి సమర్పించి జాతీయరక్షణ నిధికి ధన, ఆభరణ, వస్తు, తదితరరూపంలో ధారాళంగా విరాళాలు ఇవ్వడానికి, రక్షణ చర్యలకై ప్రభుత్వం ప్రధాని గైకొన్న నిర్ణయాలను సమర్థిస్తూ ప్రజలంతా ఉత్సాహంగా ముందుకువస్తున్నట్టు దేశం నలుమూలలనుండి వార్తలు వస్తున్నాయి.

అదివారం వరకూ లోంబాయి నుండి అందిన వార్తలు ఈవిధంగా ఉన్నాయి. మహారాష్ట్రలోని బులాని జిల్లా కలెక్టరు ఒక ప్రకటన చేస్తూ జాతీయ రక్షణ నిధికి విరాళంగా జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి యింత వరకు 50 వేల రూపాయల రొక్కం, 78 తులాల బంగారం పోగైనట్టు ప్రకటించారు.

ఇటార్సీలో

ఇటార్సీలో ఐదు వేల మంది విద్యార్థులు ఈ రేగింపుగా బయలుదేరి చైనా వ్యతిరేక నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగి చివరకు గాంధీ గ్రౌండ్స్‌కు చేరుకొని అక్కడ పెద్ద బహిరంగసభను జరిపారు

సమావేశంలో అప్పటికప్పుడే 5 వేల రూపాయలు విరాళంగా పోగైనవని ప్రముఖ పౌరులు కార్యకర్త శ్రీ బజ్వారిలాల్ జాజూ వర్యవేక్షణ క్రింద ఈ విరాళాన్ని పేరరించారు

ఇటార్సీ గుజరాత్ సమాజ్ వారు 2 వేల రూపాయలను విరాళంగా యిచ్చారు.

రక్షణ నిధికి ఐదువేలు ఒక వంద రూపాయలను విరాళంగా పంపుతున్నట్టు మధ్యప్రదేశ్ అటవీ శాఖా మంత్రి సంఘ కార్యదర్శి శ్రీ హీరాలాల్ జోషక్ నిన్న ప్రకటించారు

పంజాబ్

అంబాలా జిల్లా కల్కావద్ద జరిగిన ఒక బహిరంగసభలో రక్షణనిధి విరాళాల క్రింద 40 వేల రూపాయలను, డిప్యూటీ కమిషనర్‌కు సమర్పించారు

గుర్‌దాస్‌పూర్ డిప్యూటీ కమీషనర్ రక్షణ నిధికి 25 లక్షల రూపాయలను సేకరించేందుకు ఒక కార్యక్రమాన్ని పాల్గొంటారు

జాతాలాలోని పారిశ్రామిక వేత్తలు అయిదక్షి రక్షణనిధి విరాళంక్రింద 50 వేల రూపాయలను సమర్పించారు జిల్లాపరిషత్ ఉద్యోగులు తమ సాధారణ ప్రావిడెంట్ ఫండ్ నుండి 75 వేల రూపాయలను విరాళంగా యిచ్చారు

చైనా దురాక్రమణ వార్తలతో పోరాడుతున్న సైనికులకు సరఫరా కలేందుకై, రోజుకు 10 వేల స్వెట్టర్లు, 20 వేల జాకెట్లు చొప్పున ఉత్పత్తి చేయడానికి తగిన ఏర్పాట్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేసినట్లు పంజాబ్ విద్యాశాఖ మంత్రి శ్రీ హరిచరణ్ సింగ్, నిన్న ఫిరోజ్‌పూర్ వద్ద కెళ్లడి చేసారు.

రక్షణనిధి కిందట్లోరీ పూర్ లో 30 వేల రూపాయలు సమాజైనట్లుఅక్కడి నుండి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

జలంధర్ లోని ఒక ప్రయివేటు సంస్థ 20 వేల రూపాయలనుసమాచారంగా యిచ్చింది.

షోలాపూర్ (మహారాష్ట్ర)

రక్షణనిధికి 2 లక్షల రూపాయలను సేకరించాలని మొన్నటికార్యకారంగాడు ఇక్కడ జరిగిన షోలాపూర్ ముని సిపల్ కార్పొరేషన్ సమావేశంలో నిర్ణయించారు.

షోలాపూర్ జాతీయ మండలి ఇంతవరకూ బంగారంతోసహా 8 లక్షల రూపాయలను రక్షణనిధికి సేకరించినట్టు తెలుస్తున్నది. నిన్న ఇక్కడ జరిగిన షోలాపూర్ జిల్లా చేనేత సహకార సంఘ ఫెడరేషన్ సమావేశంలో 50 రూపాయలు విరాళంక్రింద పోగైనాయి.

షోలాపూర్ పబ్లిక్ లైబ్రరీలోని పత్రికలు, 8 వెలలపాటు 12 గంటలచొప్పున పనిచేస్తామని అంగీకారం ప్రతిరోజు రెండు గంటల చొప్పున అదనంగా పనిచేసి వాటిద్వారా సంపాదించిన డబ్బును రక్షణనిధికి యిస్తామని బాగ్దాదంచేసారు.

రాయపూర్

మధ్య ప్రదేశ్‌లోని, రాయపూర్ మాజీ పరిపాలకుడు, కాంగ్రెసు సభ్యుడు ఇన శ్రీ రాజాబహద్దూర్ దిరేంద్ర బహదూర్ సింగ్ తమ భరణం నుండి 10వ వంతు ధనాన్ని ప్రతిపాదిలా చైనా దురాక్రమణ ముగిసే వరకూ, రక్షణనిధికి విరాళంగా యివ్వడానికి నిశ్చయించారనని ప్రకటించారు.

దేశరక్షణ కార్యక్రమంలో ఏ పేద చైనా ఎ ప్రదేశంలోనైనా తనయాన్నికి శాము సిద్ధంగా ఉన్నామని అయన ప్రధాని శ్రీ నెహ్రూకు లేఖద్వారా తెలియజేసారు.

ఏలూరు సహకారబ్యాంకు రు. 5116 విరాళం

ఏలూరు, నవంబరు 6 [స్వ. వి.]

జాతీయ రక్షణ నిధికి విరాళంగా 5116 రూపాయలను చెక్కుమ రూపే ప్రధాన కార్యదర్శికి అందజేసినట్టు ఏలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ శ్రీ కె లక్ష్మయ్య బాబు తెలుపుకున్నారు.

రక్షణనిధికి బాపట్ల మున్సిపల్ కౌన్సిల్ రు. 1116 విరాళం

బాపట్ల, నవంబర్ 6

బాపట్ల మున్సిపల్ కౌన్సిలువారు ఈ నెల 1వ తేదీ కౌన్సిలు శ్రీ కాకమాను భావనారాయణ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిపి భారత దేశంపై చైనా జరిపిన దురాక్రమణను ఖండించుచూ యీ క్రింది తీర్మానమును చదువుతూ భారత ప్రధాని జాతీయ రక్షణ నిధికి రు. 1116/ విరాళమిచ్చుటకు నిశ్చయించిరి.

భారత భూభాగంపై చైనావారు జరిపిన దురాక్రమణను బాపట్ల మునిసిపల్ కౌన్సిలు వారు నిరసిస్తూ భారత ప్రధాని శ్రీ నెహ్రూకు హృదయపూర్వక సానుభూతి సహకారములు అందజేయుటకు శత్రువును మన దేశం నుండి వెడల గొట్టుటకు కావలసిన జాతీయ రక్షణనిధికి రూ 1,116/ విరాళముగా నిచ్చుచూ పరిశీలనగా తీర్మానించడమైనది

మున్సిపల్ కౌన్సిల్ కార్మికుల విరాళం

భారత ప్రధాని జాతీయ రక్షణ నిధికి యీ క్రింది విరాళము లోకంగలదెను చైనా దురాక్రమణను నిరసిస్తూ యీ సందర్భంలో తీర్మానిస్తూ మన ప్రభుత్వంకు కావలసిన సహాయము చేయుటకు సంసిద్ధతను వెలిబుచ్చిరి ఇందు అన్నిటికంటె ముఖ్యమైనది పీధులనూడ్చు మునిసిపల్ పారిశుధ్య కార్మికులు తమకొచ్చి కొద్దిపాటి తక్కువ జీతాలనుండి తలకొకరూపాయ చొప్పున జాతీయ రక్షణ నిధికి రు. 100 విరాళమిచ్చిరి.

లైఫ్ యిన్స్యూరెన్సు కార్పొరేషను ఇంకను పాపట్ల నుండి బాపట్ల మండలాయితి సమితి, బాపట్ల మునిసిపల్ ఉద్యోగులు తలకొక రోజు జీతమును రక్షణ నిధికి విరాళముగా నిచ్చారు. బాపట్లపౌరులు పెట్రోలు నిల్వయిలు నిల్వంది ఒక రోజు జీతం రు. 400 విరాళ మొసంగిరి ఇంకను పలుచోట్ల స్థానిక యువజన సంఘాలు వారు విరాళాల్ని విరివిగా వసూలు చేస్తున్నారు. సానిక యువకులు కొందరు భారత పౌరుత్వము మనమిస్తూ చైనాకు వ్యతిరేకంగా నినాదాలతో డాయస్ లైగడ్డిబొమ్మను వీధుల వెంట వూరేగింపుగా తీసుకొని పోయి తగులబెట్టారు.

టూరింగ్ సినిమా 1 రోజు టిక్కెట్ల అమ్మకం విరాళం

స్థానిక గోవర్ధన టూరింగు టాకీసు యజమానులు ఒక సినిమా ప్రదర్శనమును భారత జాతీయ రక్షణ నిధికి గాను ప్రదర్శించి ఆ ప్రదర్శనపు మొత్తం ఆదాయాన్ని ప్రధాని రక్షణ నిధికి సమర్పించుటకు నిశ్చయించారు

ఇన్‌కమ్‌టాక్సు సిబ్బంది 1 రోజు వేతనం విరాళం

స్థానిక యిన్‌కంటాక్సు ఆఫీసు సిబ్బంది యావన్మంది తమ జీతములలో తలకొక రోజు జీతాన్ని ప్రధాని రక్షణ నిధికి సమర్పించారు.

వ్యవసాయ కళాశాలలో రు. 5 వేల విరాళాల సేకరణ

స్థానిక ప్రభుత్వ వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఉద్యోగుల సంయుక్త సమావేశములో సిన్ని హాల్ డాక్టరు వి. అప్పల బాయుడు అధ్యక్షతన జరిగింది. సభలుపురు దేశరక్షణావశ్యకతను గూర్చి ప్రసంగించిరి. సిన్ని హాల్ డాక్టరు అప్పలబాయుడు మాట్లాడుతూ చైనా దురాక్రమణను భారతీయులందరు ఒక్కుమ్మడిగా ఎదుర్కొనాలని, మాతృదేశ రక్షణకు విద్యార్థులందరు పడుకుంటికంటాలని ఉద్బోధించారు కళాశాల విద్యార్థి యూనియన్ వారు మూడువేల రూపాయల వరకు విరాళాన్ని, ఉద్యోగులు ఒక రోజు జీతాన్ని విరాళంగాను భారత ప్రధాని జాతీయ రక్షణనిధికి సమర్పించారు. మొత్తం అయిదువేల రూపాయలైంది. విద్యార్థులు తమ హాస్టలులోని ఒకరోజు రేషను మా మాగి యావత్తు స్వచ్ఛందంగా పదులులోనికి, రక్షణ చేయడానికి, అవసరమైతే యుద్ధ భూమికి గాను తమ సంసిద్ధతను తెలియజేస్తూ, తమకు సైనిక శిక్షణ నిచ్చే ఏర్పాట్లు చేయించవలెనని తీర్మానించారు.

ప్రతి సంవత్సరం అనకాయితీగా నవంబరులో జరిగే కళాశాల సాంస్కృతికోత్సవాలు యీ సంవత్సరం దేశ పరిస్థితుల దృష్ట్యా జరుపకుండుటకు, దానికిగాను ఖర్చుపెట్టవలసిన మూడు రెండువేల రూపాయలు రక్షణనిధికి సమర్పించుటకు నిర్ణయించడింది, కళాశాల హైస్కూలు విద్యార్థులు సుమారు వేయిమంది పురవీధులలో పెద్ద వూరేగింపు జరిపారు

విద్యార్థులందరూనిధిగా ఎన్. సి. సి. లో చేరి శిక్షణ పొంది దేశరక్షణకు గాను పిలుపు వందుకొనుటకు సిద్ధంగా వుండాలని చివరిలో ప్రిన్సిపాలు ఉద్బోధించారు.

రక్షణ నిధికి దక్కన్ హాండ్‌లూమ్ ప్రొప్రైటర్ విరాళం

హైదరాబాదు, నవంబర్ 6 (ఎ. యస్. యస్.)

దక్కన్ హాండ్‌లూమ్ హౌస్ ప్రొప్రైటర్ శ్రీ పి. రామదేవ్ ఈ నెల తేదీ శారీకున అమ్మకాలపై వచ్చిన ధనంలో 3 వ వంతును రక్షణనిధికి విరాళంగా యిచ్చారు

సరిహద్దు గ్రామాలలో రక్షణ కమిటీల ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్టు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 6

రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, సరిహద్దు ప్రాంతాలలోని గ్రామాలన్నిటిలోను, రక్షణ సంఘాలను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ తెలియచేసారు.

నిన్న, ఇక్కడ లాస్టాల్ ముఖ్యమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రి పై విషయాన్ని తెలియచేసారు

ఈ పథకం క్రింద సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలందరికి శైక్షణిక శిక్షణ ఇవ్వబడుతుంది. అస్సాం, మేఘాలయ, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, జమ్ము కాశ్మీర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో పౌర రక్షణ పథకాన్ని తక్షణమే అమలు చేయనున్నామని శ్రీ శాస్త్రి తెలిపారు.

దేశరక్షణలో ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం

స్మాల్ కాజస్‌కోర్టు బారు అసోసియేషన్ బెంచి నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 6 [ఎ. యస్. యస్.]

హైదరాబాదు స్మాల్ కాజస్ కోర్టు బారు అసోసియేషన్, బెంచి సభ్యుల సంయుక్త సమావేశం. పరిధాన జడ్జి శ్రీ బి రామలాల్ జస్టిస్ అధ్యక్షతన మొన్న గురువారంనాడు జరిగింది. చైనా దురాక్రమణదారులను గెంటివేసే పరియత్నంలో ప్రభుత్వానికి పూర్తి సహకారంగా తోడ్పడి దేశ పరిరక్షణ నిలుపగలమని, ప్రధాని శ్రీ నెహ్రూకు బాగ్దాదం చెస్తూ, ఒక తీర్మానం చేసారు.

అక్కడికక్కడే రు 421/- అను రక్షణనిధికి విరాళంగా పోగుచేసి, ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారు.

రక్షణనిధికి ప్రతి నెల విరాళాలను యివ్వడానికి బారు. కౌంచి సభ్యులు నిశ్చయించారు.

చైనా దురాక్రమణ జారులతో పోరాడటానికి సిద్ధంగాఉన్నట్లు బారు అసోసియేషన్‌లోని యువ న్యాయవాదులు శ్రీయుతులు సర్దార్ సమన్ సింగ్, ప్రభాకరరావు కులకర్ణి, ముత్యాలు జాన్ అగర్వాల్, ప్రభాకరరావు అప్పిన్ తేళ్ళపల్లి ప్రకటించారు.

నల్గొండలో జిల్లా అధికారులు అనధికారుల సమావేశం

రక్షణనిధికి విరాళాలకై కలెక్టరు విజ్ఞప్తి

నల్గొండ, నవంబర్ 6 (ఎ. యస్. యస్.)

జిల్లా కలెక్టరు శ్రీ అల్లాడి రామ అధ్యక్షతన ఈ నెల 1వ తేదీన నల్గొండ కలెక్టరు కార్యాలయంలో అధికార అనధికార ప్రముఖులతో ఒక సమావేశం జరిగింది.

ప్రధానమంత్రి జాతీయ రక్షణనిధికి తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వడానికి వీరందరు అభ్యంతరంగా అంగీకరించారు.

శ్రీ అలాయార్ ఖాన్ చైనాదురాక్రమణను గురించి పరిస్థితిని, రక్షణ నిధికి ఇతోధికంగా విరాళాలను సమర్పించాలని అధికార, అనధికార ప్రముఖులకు విజ్ఞప్తి చేసారు.

ఈ క్రిందివారు విరాళాలను యిచ్చారు.

	రు. పై
శ్రీ జి. శ్రీరామారావు పేట్రోలు డీలరు	101-00
మెస్సర్స్ రత్నలాల్ బిందర్ బిందర్	101-00
శ్రీ నూర్ మహమ్మద్ ఖాన్	101-00

జిల్లా పరిషత్

శత్రువును పారదోలడానికి భారతప్రజల వజ్ర సంకల్పం

రేపే పార్లమెంటు ఉభయసభలలో తీర్మానం ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు [పి టి ఐ]

"ఎంత కాలం పాటు ఎన్ని కష్టాలు కోర్చి పోరాడవలసి వచ్చినా" చైనా దురాక్రమణ దారులను భారత భూభాగం నుంచి గెంటివేయాలనే భారత ప్రజల దృఢసంకల్పాన్ని హిందు పరుస్తూ ఒక తీర్మానాన్ని పార్లమెంటు ఉభయ సభలలోను ఈ నెల 8 వ తేదిన ప్రవేశ పెట్ట నున్నారు.

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. రాజ్య సభలో హోంమంత్రి శాస్త్రి తీర్మానాన్ని ప్రవేశ పెడుతారు.

రాష్ట్రపతి గత నెల 26 వ తేదీన అత్యవసర పరిస్థితి ప్రకటిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన అధికార ప్రకటనకు అనుబంధం సమయంలోనే ఈ తీర్మానాన్ని కూడా పరిగణిస్తుంది.

భారత దేశం స్నేహ సుహృద్భావాలతో తనకన్న మెంగగా రైతాంగ వ్యవసాయ పరిశ్రమలకు దిగినటు తీర్మానం పేర్కొంటుంది విపత్కర పరిస్థితి ఇదివరకెన్నడు లేనిదై జాతీయ సత్పక్షిని పరిరక్షించుట అవసరమైనదని ఈ తీర్మానం స్పష్టపరుస్తుంది అని తెలుపుంది.

మన సరిహద్దుల రక్షణలో మరియు పౌర వ్యవస్థలో ప్రజలు ప్రదర్శిస్తున్న అపూర్వ ధైర్య సాహసాలకు తీర్మానం ప్రశంసిస్తున్నది.

తీర్మానం పూర్తి పాఠం

"ప్రస్తుత పరిస్థితి గురించి గడచిన ఒకరెండు నెలలు ఉభయసభలు పుటలోనూ జాతి అంతరంగిక వ్యవహారాలలో తీవ్రం దేశ మరో సారి పరీక్షకు గురైనదని మాకాశ్మీరు పాకిస్థానుపై చైనా ప్రభుత్వం పట్ల ఇండియా సంతోషం వ్యక్తిపరిచి మైత్రి మన్నాన్నాలతో ఉత్తరోత్తరం గా ఈ సైన్యాన్ని మన్నాన్నాలను ఉభయులు అంగీకరించిన పిదప మన దేశ సరిహద్దులలో చైనా, ఇండియాపై దాడిజరిపినదనడం తీవ్రమైనదని మన దేశ శాసిస్తున్నది

"మన పరిహద్దుల వద్ద ఉన్న భూమిని అధికారులు పరాక్రమంతో ఆక్రమిస్తున్న తీరాలనుకున్న నిశ్చయం ప్రకటిస్తున్నది. మాతృభూమి గౌరవ మర్యాదల రక్షణకై అమరులను అర్పించిన వీరులకు పక్ష తీర్మానం అర్పిస్తున్నది.

"రైతాంగ దురాక్రమణవల్ల ఏర్పడిన విపత్కర పరిస్థితిని పురస్కరించుకొని ప్రజలలో పెల్లుబికిన మహత్తరమైన తత్పక్షాన్నుకు పక్ష పార్టి స్తున్నది. ఈ విపత్కర పరిస్థితి పెదుర్కొనవలసి జాతీయ సత్పక్షిని పటిష్టపరచుటకు పోరాడుటం దేశం యావత్తు ఏకోన్ముఖం చేయడంలో దేశభక్తి పరిపూర్ణతా వివిధ వర్గాల ప్రజలలో పెల్లుబికి మహత్తరమైన తత్పక్షాన్నుకు పక్ష పార్టి స్తున్నది. ఈ తీర్మానం కృతజ్ఞతను తెలుపుంది.

పురోగమ్యమైన భారత స్వేచ్ఛాపరమగు తలపైన యావజ్జాతిరిగి దీటుగా స్వీకారం రేపింది.

"దురాక్రమణనెదుర్కొనవలసిన ఈ విపత్కర సమయంలో పెక్కు మిత్ర దేశాలు చూపిన పానుభూతికి దేశం కృతజ్ఞతాంజలిసమర్పిస్తున్నది.

"పోరాటం ఎంతగా కష్టభరితంగానీ, ఎంత సుదీర్ఘ కాలం కొనసాగనీ, పవిత్రమైన భారత భూభాగం నుంచి దురాక్రమణ దారులను పారదోలాలనే యావ భారత ప్రజల దృఢసంకల్పాన్ని ఈ పక్ష అభివ్యక్తిలో ప్రకటిస్తున్నది".

రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు అమెరికా సహాయ వివరాలు

న్యూఢిల్లీ నవంబరు

రామగుండం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు అమెరికా ప్రభుత్వం 9.4 మిలియన్ల డాలర్లు (సుమారు 4 కోట్ల రూపాయలు) సమాన మైన విదేశీ దన్యాన్ని అప్పుగా ఇస్తున్నట్టు రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ శుక్రవారం ఢిల్లీలో ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు విద్యుత్కాలవసరాలకు 1961-62 లో 160 మెగా వాట్లు 1965-66 వాటి ఓలిని దాదాపు మూడింతలు అంటే 450 మెగావాటకు హెచ్చించాలని అంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అంతరాశీయాభివృద్ధి సహాయ సంస్థ నుంచి సహాయం పొందుటలో ప్రాధాన్యం ఇవ్వవలసిన ప్రాజెక్టుగా దీనిని ప్రకటించటం జరిగింది

ఇప్పటికే అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ యు ఎస్. ఏ ఐ ఇస్తున్న ప్రణాళికలో 60 మెగావాట్లుకర్మాగారపు కేంద్రం దానికి కావలసిన బాయిలరీ తదితరం పాదుగిని కొంటారు ఇప్పటి జనరేటర్ 87.5 మెగావాట శక్తిగలది ఈ విద్యుత్ కేంద్రం కొత్తగని ప్రాంతంలో ఉన్నది ఉత్తర కాంధ్రలోని గిడిక దీనిని కలుపు కాకు ప్రాంతాలకు, నీళ్ళూరు, మంచిర్యాల ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి ఈ రామగుండం కేంద్రం విద్యుచ్ఛక్తిని అందజేస్తుంది ప్రాదేశికాభివృద్ధి కావలసిన విద్యుచ్ఛక్తి కూడా చాలా వరకు దీనినుంచి లభిస్తుంది

దీనితోపాటు ఢిల్లీ "ఏ" థర్మల్ విద్యుత్ కేంద్రానికి 18 మిలియన్ల డాలర్లు యు. ఎస్ ఎ. ఐ. డి మరో అప్పు ఇస్తున్నట్లు కూడా శ్రీ గాల్‌బ్రైత్ చెప్పుకొచ్చారు.

శ్రీ గాల్‌బ్రైత్ ఈ రెండు ఋణాలను ప్రకటిస్తూ చేసిన ప్రకటనలో ఇట్లా చెప్పారు: "ఇండియా పొరుగు దేశాలతో మిత్రశక్తి బలపరచవలసిన నిరంతరావసరాన్ని గమనిస్తున్నాము. ఇది ముందెన్నటి కంటే ఇప్పుడు మరింత అవసరం. పరిశ్రమలకు తదితర అవసరాలకు శక్తిగా కావలసిన అదనపు విద్యుచ్ఛక్తి అందచేయటంలో ఈ కొత్త ఋణాలు తోడ్పడ గలవని ఆశిస్తున్నాము."

ఈ ఋణాలను యు ఎస్ ఏ ఐ డి సంస్థ ఇండియా ప్రభుత్వానికి ఇస్తుంది వీటిని 40 వత్సరాలలో తిరిగిచెల్లించవలసి ఉంటుంది. మొదటి పదేళ్లలో ఏమీ చెల్లు చేయనక్కరలేదు దీనిమీద వడీ ఉండదు అయితే కాలాన్ని పొడిగించి సంవత్సరానికి మాటికి ముప్పావలా చొప్పున వడ్డీ చెల్లించాలి. ప్రస్తుతం ఇండియా ఎదుర్కొంటున్న విదేశ ద్రవ్య ఒత్తిడిని తగ్గించటానికి ఉదేశించిన ఈ ఋణాలు ఇస్తున్నంత తేలిక వరకు మీద ఇంతవరకు మరే ప్రభుత్వమూ ఇవ్వలేదు "ఈ వరకులు భారమైనవని ఎవరు గాని అనుకొంటారని మేము తలంచము" అన్నారు అమెరికా రాయబారి

ధర్మల్ కేంద్రం ఉత్పాదన శక్తి కూడా మూడురెట్లు పెంచటానికి ఈ అప్పు తోడ్పడుతుంది నిర్మాణం పూర్తి అయినప్పుడు 213.600 కి.లో వాట్ల విద్యుత్తు ఇవ్వగలశక్తి దానికి ఏర్పడుతుంది "ఈ విద్యుచ్ఛక్తి అవసరం ఎంతగా ఉందో ఢిల్లీ ప్రజలకు ఎవరూ చెప్పనక్కరలేదు" అన్నారు రాయబారి ఈ థర్మల్ కేంద్రం ఇప్పుడు 83.600 కి.లో వాట్ల శక్తిని ఇవ్వగలదు. దీనికి ఇదివరకే కొనుగోలు అమెరికా 4.2 మిలియన్ల డాలర్లు అప్పు ఇచ్చి ఉన్నాది

ఈ కొత్త అప్పుతో ఢిల్లీ విద్యుత్ కేంద్రానికి 180 000 కి.లో వాట్ల విద్యుత్తును ఇచ్చేశక్తి దక్కుతుంది కేంద్రాన్ని నడపటానికి ఎంజిన్లు బాయిలర్లు ఎలక్ట్రికల్ పరికరాలు కొనుగోలు చేయటానికి ఈ అప్పు తోడ్పడుతుంది

అమెరికాలో 60,000 కి.లో వాట్ల శక్తిగల జనరేటర్ యూనిట్లను కూలింగ్ టవర్లు స్విచ్ గేర్లు ట్రాన్స్ ఫార్మర్లు, బొగ్గు ఎత్తి వరికరాలు, ఇంజిన్ సేవలు తదితర యంత్ర పరికరాలు కొనటానికి ఈ ఋణం దోహదం ఉపయోగ పడుతుంది

ఈ రెండు ప్రాజెక్టులకు స్థానిక ఖర్చులకు 12 కోట్ల రూపాయలు కావలసి ఉంటుందని తెలుపుతున్నారు ఇందుకు గాను పి ఎల్ 480 నిధులనుంచి అప్పులు ఇవ్వాలని యు యస్ ఏ ఐ డి యోచిస్తున్నది

అమెరికా అంతరాశీయ అభివృద్ధి సహాయసంస్థ అంతకుముందు దీనిపనకు చేస్తుండిన అభివృద్ధి పరపతినిధి ఇంత వరకు 17 నిధికి ప్రధ్యణులకు విద్యుచ్ఛక్తి పథకాలకు ఇచ్చినది.

అమెరికా సహాయంపొందిన ప్రాజెక్టులన్నీ కలిపి 2 862 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఇవ్వగలవు అంటే మూడవ పంచవర్షాల కాలంలో కావలసిన దానిలో 45 శాతం అన్నమాట ఇదిగాక యు ఎస్ ఏ ఐ డి సంస్థ పి ఎల్ 480 నిధులనుంచి అనేక ఇతర ఋణాలు ఇచ్చింది. ఈ ఋణాలు అమెరికా డాలర్ సహాయం పొందిన ప్రాజెక్టులకు గాక ఇంకా 1200 మెగావాట్ల శక్తి గల ఇతర విద్యుత్ పథకాలకు కూడా లభించినవి.

మాజీ సైనికులను తిరిగి పిలువనంపాలి

మాజీ సేనాని జనరల్ కరియప్ప సూచన

మద్రాసు, నవంబర్ 6 (పి. టి ఐ)

అగ్రిగామి పోరాటబలాలను యుద్ధ రేఖకు వెనుక సమాయత్త కార్యక్రమాలు నిర్వహించుటకు రణరంగానికి తరలి రావాలని, మాజీ సైనికులకు మాజీ సేనాని జనరల్ కరియప్ప విన్నవించారు

అత్యావశ్యకమైతే రణంలో విదేశాలలో ఉన్న భారత సైనికులను వెంటనే స్వదేశానికి పిలువవలసిందని మా దా అయన సూచించారు

యన్ సి. సి ప్రస్తుత రూపానికి స్వస్తి చెప్పి దానికి అదులు ఎన్ సి. సి రైఫిల్స్ దళాలను పర్వతపు దేశంలోకి పంపి కాలేజీలలోకు కారిక బలం దృష్ట్యా అర్హులైన కాందరు తన్నవి సరిగా శిక్షణ విధించాలని అయన సూచించారు.

పేపాలో భూటాన్, సిక్కిం, మరి ముఖ్యంగా అస్సాంలోని మన సరిహద్దు రక్షణ శ్రేణులను మరింత పటిష్టం చేయ వలసిన అగత్యం ఉన్నదని అయన అన్నారు.

మరింత శీఘ్రగతిలో ఇండియాకు సరఫరాలు

పూర్తిగా పాయవడగలమని అమెరికన్ విమానరవాణా సంస్థల సమాఖ్య హామీ

వాషింగటన్, నవంబర్ 6 (ఎ పి)

శీఘ్రగతిలో ఇండియాకు సరఫరాలను అందజేయడంలో తమ భారీ రవాణావిమానాలను ఉపయోగించుటలో సంసిద్ధులని విమాన రవాణాసంస్థల సమాఖ్య విన్న వించారు

ఈ సమాఖ్య ప్రెసిడెంటు అమెరికా రక్షణ విదేశాంగశాఖలకు భారత రాయబార కార్యాలయానికి తాము చేయగల సహాయాన్ని తెలియచేశాయి

వాషింగటన్ ఇంటర్వ్యూలో మాదిరి అయి భారీ విమానాలు ఇప్పుడే సంసిద్ధంగా ఉన్నాయని మరికొన్ని త్వరలో సిద్ధ పరుచగలమని ఆ సమాఖ్య సంచిత ఖాతా గుముంలో పేర్కొన్నది.

చైనా దురాక్రమణను తిప్పికొట్టే యత్నంలో ఇండియాకు సహాయాన్ని అందచేయాలనే తమ వాగ్దానాన్ని నెరవేర్చుటకు కార్యాలు తమ సర్వశక్తులు వినియోగించుటకు అవసరమైతే మరికొన్ని అదనపు విమానాలను కూడా సమకూర్చగలమని ఈ సంస్థ పేర్కొన్నది.

సత్వరమే అణ్వాస్త్ర పరీక్ష నిషేధ ఒప్పందం

కెన్నెడీ ప్రకటన జరగాలి

వాషింగటన్ నవంబరు 6

నవిఫిక్ మహాసముద్రాలలో వాస్తవం అణ్వాయుధ పరీక్షలు పూర్తి అయి పోయినవని పెర్కొనడాటు కెన్నెడీ వాగ్ధాటిస్తూ "ఫలప్రదంగా పరీక్షలు పర్యావరణలో అణ్వాయుధ నిషేధపు ఒడంబడికకు" అంగీకరించవలసిన దని పోలియట్ యూనియన్‌కు మళ్ళా విజ్ఞప్తి చేశారు

అణ్వాయుధ పరీక్షలగురించి అయన ప్రకటనచేస్తూ దానిలో ఇలా పేర్కొన్నారు "భవిష్యత్ రాత్రి జరిగిన పరీక్షలో జాన్‌స్టన్ దీవిలో ఇప్పటి వరకు ఒప్పించిన అమెరికన్ అణ్వాయుధ పరీక్షలు పూర్తి అయాయి కేవలం పరీక్షలు పూర్తి అయినవి అణ్వాయుధ పరీక్షలు పొగుపుకున్నాయి వీటినుంచి రేడియో ధార్మిక ధూళి పైకి రాదు.

"వచ్చే వెల్లో మనకు ఫలప్రదమైన అణ్వాయుధ పరీక్షల నిషేధపు ఒడంబడిక కుదుర్చుకోగలుగుతామని ఆశ దువల్ల వాతావరణంలో ఈ పరీక్షలు లేకుండా పోతాయని ఆశిస్తున్నాము".

తన పోలియట్ యూనియన్‌కు మార్చి 26 వ తేదిన చేసిన ప్రతిపాదన అట్లాగే వుందని కూడా అయన అన్నారు.

గతంలో కూడిన అణు పరీక్షల నిషేధపు ఒడంబడికమీద పోలియట్ యూనియన్ సంతకం చేసినట్లయితే ఇక కొంది రోజులలో అమెరికా పార్లమెంటుచేసున్న నిరసనను అరవడం మానివేస్తుంది అనుడు శ్రీ కెన్నెడీ చేసిన వ్యాఖ్యానం.

ఉభయ పక్షాలవారికి వీలైన మార్గాలన్నింటిని బాలు పోలియట్ వాయిదాలు నిరాకరించేటట్లయితే అప్పుడు మనం స్వేచ్ఛా ప్రపంచం రక్షణకు కావలసినంతగా ఆయుధాలను అట్లే పెట్టకొనడం తప్ప గత్యంతరం లేదు," అని అయన అమెరికాకు మార్చి 26 వ తేదిన చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దానిలో "పోలియట్ యూనియన్ తొలిగా అణ్వాయుధ పరీక్షలు మొదలు పెట్టినట్లయితే 1961 చివరి నాటికంటే రెండు వేలరాటు 40 శాతం అణ్వాయుధ పరీక్షలు జరిపింది" అని శ్రీ కెన్నెడీ ఉదాహరించారు

ఈ అధికారంపాడు అయన చేసిన ప్రకటన పాఠం ఇది:

"జూన్ 5 దీనివద్ద నేటి తరయం అకాశంలో పేలిన అయుధ పరీక్షలో ప్రస్తుతం మనం తలపెట్టిన జాగ్రత్తలలో పేలిన అణ్వాయుధ పరీక్షలు అవరయాయి. రేడియో ధార్మిక ధూళి లేకుండా నేలలో పేలిన అణ్వాయుధ పరీక్షలు కొనసాగుతున్నాయి

'పర్యవసానంగా అణ్వాయుధ పరీక్షలు లేకుండా చేసేటట్టుగా పర్యావరణలో తమ పక్షపాతమైన అణ్వాయుధపరీక్షల నిషేధపు ఒడంబడికకు దేశాలుగలుగుతామని ఆశిస్తున్నాము. యుద్ధ పరిజ్ఞానంలేకుండా అతరరాజ్యాలు యోగ్యమైన నిరాయుధీకరణ పద్ధతులు చేయుటలో జాగరూకత మొదలుపెట్టి అణ్వాయుధ పరీక్షలు నిషేధపు ఒడంబడికకు ముఖ్యంగా జరగవలసిన మొదటిదని ఫలప్రదంగా తదితరులు అణ్వాయుధపరీక్షల నిషేధపు ఒడంబడికకు పోలియట్ యూనియన్ అంగీకరించేటట్లయితే. ఇక పై అణ్వాయుధ పరీక్షలు అంతకుండా ఉంటాయని గమార్చి 26 తేదీన చెప్పాను. అందుకు ఇప్పటికీ అంగీకరిస్తున్నాను. అటువంటి ఒడంబడికలోనం మనం కాయకల్పులు కృషి చేస్తాం. మిగతావారందరూ కూడా అలాగే చేస్తారని ఆశిస్తున్నాం."

అయిన పత్రికలకాళా కార్యదర్శి పియర్ సాలింజర్ ఈ ప్రకటనకు పత్రికావిలేఖరులకు వదిలి వివరించారు

అణ్వాయుధపరీక్షలనిషేధించడంకంటే అత్యవసరమైనది అమెరికా ప్రభుత్వం ఎల్లప్పుడూ కాపాడుతున్నదని శ్రీ సాలింజర్ చెప్పారు.

"అత్యవసరం ఇప్పటికీ ఉంది. ఇప్పుడు ఇంకా అత్యవసరం" అన్నారు శ్రీ సాలింజర్.

పోలియట్ యూనియన్ ప్రస్తుతం కాకాపరణంలో కొన్ని అణ్వాయుధ పరీక్షలు జరుపుతున్నదని శ్రీ సాలింజర్ చెప్పి ఇంకా ఇలా అన్నారు. "మనం అప్రమత్తంగా ఉండవలసిందే, కాని, ఒడంబడిక కుదిరేటట్టు ప్రయత్నిస్తూ ఉండటం మన ముఖ్య కర్తవ్యం."

క్యూబా పరిస్థితిగురించి పెన్నిడెంటు కెన్నెడీ అన్నదు 26వ తేదీన సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కు ప్రకటనలేఖ రంగతి పత్రికావిలేఖరులు, దానిలో శ్రీ కెన్నెడీ చెప్పినది ఇది.

"వేలమీద ఆకాశంలోను కూడా పర్యవేక్షణ విలయే అణ్వాయుధాలు శీఘ్రగతిని కొంచెంగా నిర్మించబడ్డ గాందడంవల్ల పర్యవసిన సమస్యల గురించి అణ్వాయుధ పరీక్షల నిషేధపు ఒడంబడికకోరం జరుగుతున్న చర్చల పై ప్రభావం గురించి మనం ముఖ్యంగా శీఘ్ర పరిహారాలకుగాను పెట్టాలి".

పెన్నిడెంటు కెన్నెడీ ప్రకటన తరువాత అమెరికా పరిశీలకుడు జాన్ స్టన్ దీవిలో అణ్వాయుధ పరీక్షలను నిర్వహిస్తున్నామంటూ ఈ క్రింది ప్రకటన చేశారు.

ప్రస్తుతం తలపెట్టిన అణ్వాయుధ పరీక్షలు సమాప్తమయినవని పెన్నిడెంటు ప్రకటించారు జాన్‌స్టన్ దీవిలో పరీక్షలకోసం నిర్మించిన స్థావరాలను నవంబరు 4వ తేదీన హవాయి కాలమాన ప్రకారం ఉదయం 8-30 నిమిషాలకు తీసివేశారు

చైనా దురాక్రమణను గర్హిస్తూ ఇండియాకు సమర్థన

ప్రధానికి మరికొన్ని దేశాల ప్రభుత్వాధి నేతల సందేశాలు

చైనా దురాక్రమణను తిప్పికొట్టే విషయంలో ఇండియా పైకి రిని సమర్థిస్తూ విదేశాల అధినేతల వద్దనుంచి మరికొన్ని సందేశాలు ప్రధాని నెహ్రూకు అందినవి

జపాన్ ప్రధాని తన సందేశంలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

'మీ దేశం పరిహద్దులో పర్వతపు విషమపరిస్థితిని గురించి మీరు జారీచేసిన లేఖ నాకు అందింది మీ లేఖను నేను శ్రద్ధతో చదివాను నేను యూరప్ పర్యటనకు బయలుదేరడానికి ముందు మీ పరిస్థితిని నా పైభరిని మీకు తెలియచేయ దలిచాను

'అంతరాశీయ పరిజ్ఞానాన్ని బట్టి నా తీయుతంగా పరిష్కారి చుకోవాలనే మీ నాకాంక్షను జపాన్ విశ్వసిస్తున్నది నా దేశానికు పేదుకూడా జపాన్ విశ్వాసం ఇదే

కమ్యూనిస్ట్ చైనా శాంతిమార్గాలను విడనాడి, మీ దేశంపై భారీదాడుల చాడి దేయడం చాలా విచారకరం ఈ సందర్భంలో నా పరిపూర్ణ సానుభూతిని మీకు తెలుపుతున్నాను

ఫ్రెంచ్ సందేశం

జనరల్ ప్రధాని పిన్నే భావన్న ఫ్రెంచ్ ఒక సందేశాన్ని పంపుతూ ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"మీ దేశానికి అత్యంత గోప్యమైన విపత్కర పరిస్థితి పర్వతపు ఈ సమయంలో మా సంపూర్ణ సానుభూతిని మీకు తెలుపుతున్నాము

పంజాబ్ అసెంబ్లీ అకాలీపార్టీలో చీలికలు

చండీగఢ్, నవంబర్ 6 (పి టి ఐ)

పంజాబ్ విధాన సభలోని 19 మంది సభ్యులుగల అకాలీపార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది.

ఎంత ప్రతిపాదించినా అకాలీదళ్ ముఖ్యుడు పెండిన 19 మంది సభ్యులు శ్రీ సర్దార్ అర్జున్‌సింగ్ తలో తమ పాయకు దిగా ఎన్నుకొన్నారు

తమకు ప్రత్యేక స్థానాలమర్పాటు చేయాల్సిందని ప్రభుత్వానికి ఒక లేఖను పంపారు.

శ్రీ సర్దార్ జాతాసింగ్ అయాల్ పూరిని అధ్యాయకుడుగాను సర్దార్ మురతన్ సింగ్ కార్యదర్శిగాను సర్దార్ జగ్ తన్ సింగ్ గొగియాని చీఫ్ విప్ గాను ఎన్నుకొన్నారు.

మంత్రుల పర్యటనలు

ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్ సంజీవ రెడ్డి, నవంబరు 9 వ తేదీన కా. 9 25 గంటలకు రైలుదిగి విజయవాడకు వెళ్తారు. నవంబరు 12 వ. తేదీ ఉ. 5 40 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

* * *

రవాణా, కమ్యూనికేషనులశాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్, నవంబరు 10 వ తేదీన ఉ. 8 00 గంటలకు రైలు దేరి మన్యకల్లి వెళ్లారు. అక్కడి నుంచి కర్నూలు, బనగానపల్లి కు చెళ్ళి, నవంబరు 14 వ తేదీ ను. 1 00 గంటకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

* * *

ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, నవంబరు 11 వ తేదీన కా. 9 10 గంటలకు రైలుదేరి, కర్నూలుకు వెళ్లారు అక్కడినుండి హైదరాబాదుకు అనంతపురం ఉరవకొండ, రాయదుర్గంలకు వెళ్ళి, నవంబరు 16 వ తేదీ ఉ 5 40 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

నవంబరు 15 వ తేదీన కా. 6 45 గంటలకు రైలుదిగి విజయవాడ, నెల్లూరు (గుంటూరు జిల్లా) లకు వెళ్ళి నవంబరు 17 వ తేదీన ఉ. 5 40 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

* * *

పరిశ్రమలశాఖమంత్రి శ్రీ టి. ఎన్. లక్ష్మీనరసయ్య, నవంబరు 7 వ తేదీన మ 1 00 గంటకు రైలు దేరి ఇబ్రాహింపట్నం వెళారు అదే రోజు రా 7 00 గంటలకు తిరిగి అబ్బాయిలకు వస్తారు.

రాజమండ్రి మున్సిపల్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం

ద్వితీయ వార్షిక సమావేశం

ఆంధ్రభూమి విలేఖరి

రాజమండ్రి, నవంబర్ 6

రాజమండ్రి పురపాలక సంఘంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ సంఘ ద్వితీయ వార్షిక సమావేశ నిన్నటిరోజున పురపాలక సంఘ సమావేశ మందిరంలో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రరావు అధ్యక్షతన జరిగింది

సమావేశాన్ని ప్రారంభిస్తూ మున్సిపల్ కమిషనర్ శ్రీ జాహిద్ అలీ నిర్బంధ ప్రాథమిక విద్య అమలు పరచబడుతూవున్న యీ తరుణంలో జాతీయ రాష్ట్ర పౌరుల ప్రాథమిక పాఠశాలల మెండు కార్యభారతనలో ఉపాధ్యాయులు పెట్టింది పేరు. రాజకీయ రంగంలో కార్యం పాల్గొనాలంటే శ్రద్ధతను రాష్ట్రరోయలానికి కేటాయించి కేవలం రంగాల నిర్వహిస్తున్నంత కాలం ఉపకరిస్తుంది. అయితే వారు రేయక్షణికంగా పనిని పాల్గొనేవారు

సమధి కోత్సాహంతో రక్షణ నిధికి ప్రజల విరాళాలు

న్యూఢిల్లీ

రక్షణనిధికింద ఇతరవరకూ కేంద్ర ఆర్థికమంత్రి శాస్త్రియాయానికి 11లక్షల రూపాయల రొక్కం 12 వందల గ్రాములు బంగారం అందింది.

కేంద్ర విద్యాశాఖ మంత్రి వరిశోధన, పాఠ్యపుస్తకాల వ్యవహారాల మంత్రిత్వశాఖలో ఉద్యోగుల 9 వేల 214 రూపాయలను రక్షణనిధికి సమర్పించారు. కేంద్రమంత్రి భాగ్యవిహార్ బహుమానాన్ కబీర్ స్వంతగాయిచ్చిన 2 వేల రూపాయలు కూడా చేరిపశ్చాయి.

రెవెన్యూరు ఉద్యోగులు ఒక చేతశాన్ని. రైల్వేశాఖ మంత్రిత్వశాఖలోని ఉద్యోగులు 5 వేల రూపాయలను మొదటిత్రాన్నింద రిజర్వుబ్యాంకులో రక్షణనిధికి అందచేసారు.

ఆర్థిక మంత్రిత్వశాఖ, ఆర్థిక వ్యవహారాల విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు రూ. 9,510/లను విరాళంగా యిచ్చారు.

జాతీయ ఉత్పాదకమండలి ఉద్యోగులు తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా యివ్వనున్నారని విశ్వసించారు.

జంబాబు యా తీగ్రుల శాఖ ఉపమంత్రి శ్రీ శాదారి హరిరామ్ తమ వెంకటంలో నెలమొత్తం రు. 490/లను రక్షణనిధికి సమర్పించారు.

అత్యవసర పరిస్థితి అంతమయ్యేవరకూ 100 రూపాయల చొప్పున రక్షణనిధికి పంచగ అంశము విరాళాలు ప్రకటించారు.

కాంగ్రెసుగర ఉన్న కైతురూపాయ అత్యవసరంలోని రోగులు రు. 101/లను రక్షణనిధికి సమర్పించారు

జయపూర్

పిలాని విద్యాసంస్థలోని విద్యార్థులు అత్యావశ్యక పిల్లలకి 20 వేల రూపాయలను మూడు బంగారు ఉంగరాలను రక్షణనిధికి సమర్పించారు.

కైరా దురాక్రమణ రాయంతో పోరాడటానికి కాను నిర్మాణాన్నట్లు తమ సంస్థలోని యస్. పి. పి. దళ సభ్యులు హామీనిచ్చారు.

కాన్పూర్ వ్యవహారాయ, కర్మాగారాల కైరక్టరేటులో పని చేస్తున్న ఉద్యోగులు, తమ నెల జీతంలో 5.10 శాతం మొత్తంలో జాతీయ రక్షణ పథకాలకు విరాళంగా యివ్వనున్నారు.

ప్రతిపక్షం ఒక అధికారం కాదు పని చేసి అతనిగా సంపాదించిన ఆ డబ్బును రక్షణనిధికి విరాళంగా యివ్వనున్నారు కర్మాగారాలు ఉద్యోగులు నిర్ణయించారు

కర్నూల్ వర్తకులు రు 2101ల ప్రాచీను రక్షణనిధి విరాళంగా పంపించారు.

కర్నూల్ ప్రభుత్వ పాంతిక పన్నుల శాఖలు పిల్లంది తమ రక్షణ పైనిధుల పరోపకార్థ దానం చేయడానికి నిశ్చయించారు.

జంబేగార తమ ఒక రోజు వేతనాన్ని కూడా రక్షణనిధికి సమర్పించారు. అదేపాఠశాలలోని అధ్యాపకుడు శ్రీ యస్. యం. పుణర్జీ తమ నెల జీతాన్ని సమర్పించారు. కుమారి పటణ పరిధిలు మొదటి కింద వెయ్యి రూపాయలను రక్షణ నిధికిచ్చారు.

జిలా పరిషత్ శాఖ శాస్త్రాలయం, గ్రామీణ రేడియో పరిషత్ శాస్త్రాలయం, జిలా పాఠశాల సంస్థ శాస్త్రాలయాల వారు తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా యిచ్చారు.

అనకాపల్లి పాఠశాల ఉపాధ్యాయుల సహకార బ్యాంకు పిల్లంది రు. 101 లను విరాళంగా సమర్పించారు. కర్నూల్ కైరులో ఉన్న ఒక కైదీ రు 5/-లను విరాళంగా యిచ్చారు.

కిరీంనగర్ ప్రజల ముందంజ

కరీ-నగర్, నవంబర్ 6 ఎ యస్.యస్.)

జాతీయరక్షణనిధికి విరాళాలను యిచ్చి దురాక్రమణదారులను గెంటివేసి పోరాటాన్ని లక్ష్యాలను తోడ్పడాలిందని ప్రధాని శ్రీ నెహ్రూ పిలుపు విజ్ఞప్తిని పురస్కరించుకొని, కరీంనగర ప్రజలు ఉత్సాహంతో విరాళాలను సమర్పించడానికి ముందుకువస్తున్నారు. దురాక్రమణ అంతమయ్యేవరకూ తమ కేక్ వేతనంనుండి 1 శాతం ధనాన్ని ప్రతినెల రక్షణనిధికి విరాళంగా యివ్వనున్నారని జిల్లా కలెక్టరు ప్రకటించారు

పెద్దపల్లి వాసి పమిత, అక్కడ ఒక రు 25వ తేదీ సమాచేళ్ళు 'పట్టింగ్' రుసుము మొత్తం రు. 190/ లను రక్షణ నిధికి విరాళంగా యిచ్చింది.

అదేవిధంగా భీమదేవరపల్లి, మహాదేవపూర్ సమితులు కూడా తమ పెట్టిగ అలవెన్సును విరాళంగా యిచ్చారు. మిగిలిన సమితులుకూడా ఈవిధంగానే యిస్తామని చెప్పడించారు.

జగిత్యాల కాపాసిల్ ఆఫీసు పిల్లంది తమ ఒక నెల వేతనాన్ని అరు వాయిదాలలో రక్షణనిధి యివ్వగిచ్చయిందారు. కలెక్టరు ఆఫీసువారుకూడా తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా యివ్వగలమని హామీనిచ్చారు.

కరీంనగర్ వారు అసోసియేషన్ వారు రు. 600/- లను విరాళంగా యివ్వడమేగాక 11 బంగారు ఉంగరాలు అమ్మకూడా సమర్పించారు.

కైరా దురాక్రమణదారులను గెంటి వేయడానికి ప్రభుత్వం గైకొన్న కర్తవ్యాలకు సంపూర్ణంగా సమర్థిస్తూ ఒక తీర్మానాన్ని కూడా చేసారు.

దేశరక్షణకై ఎటి క్యాంగ్రెస్సైనా చేయడానికి కామంగా సిద్ధంగాఉన్నట్లు కళాశాల విద్యార్థి యూనియన్, పిల్లంది ప్రకటించారు.

తమ ఒకరోజు వేతనాన్ని రక్షణనిధికి విరాళంగాయివ్వడానికి కళాశాల విద్యార్థి యూనియన్ పిల్లంది నిర్ణయించింది.

మా కృష్ణా మి రక్షణకై తమ పొదాలను కైతం క్యాంగ్రెసేయటానికి నిశ్చయించారని తెలుపుతూ 800 మంది విద్యార్థులు జాతీయరక్షణ ప్రతిజ్ఞ పత్రంపై సంతకంచేసి ప్రధాని శ్రీ నెహ్రూకు పంపారు.

ప్రతి విద్యార్థిదగ్గర ఒక్కొక్క రూపాయిచొప్పున రక్షణనిధికి విరాళాన్నికూడా పోగుచేస్తున్నారు.

ఫ్లాపిన రోటరీక్లబ్ వారు రు. 116/- లను విరాళంగాయిస్తూ, రక్షణనిధికి యింకా పెద్దమొత్తాలతో విరాళాలను పోగుచేయడానికి కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు.

మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షుని విరాళం

హైదరాబాదు, నవంబర్ 6 ఎ.ఎస్.ఎస్.

మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ యం. కాగారెడ్డి తమ వేతనంలో రూ. 800/లను జాతీయరక్షణనిధికి సమర్పించదలచినట్లు ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ప్రకటించారు.

ఆదేవిధంగా 16 మంది జిల్లాపరిషత్ సభ్యులు, కూడా ప్రతిజ్ఞ చేసారు. వంద రూపాయలచొప్పున విరాళంగా యివ్వగలమని ప్రకటించారు.

మిర్యాలగూడ జిల్లాపరిషత్‌లోని అందరు పరిషత్ సభ్యులు తమ పిట్టింగ్ ఫీజును రక్షణ నిధికి సమర్పించడానికి నిశ్చయించారు.

మెదక్ జిల్లా కలెక్టరు ఆయన సిబ్బంది తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా యిస్తామని ప్రకటించారు

మెదక్ జిల్లా పరిషత్ 26 వేల రూపాయలను విరాళంగా సమర్పించింది.

ఏలూరులో 10 వేలకు పైగా వసూలు

లక్షకు పైగా విరాళాలు చేకరించాలని డి. ఏ పి. సంకల్పం

ఏలూరు, నవంబరు 6

దుష్ట కైరా దురాక్రమణ విరోధ దినోత్సవ సందర్భంగా ఈనెల 1 వ తేదీ పాయంకాలం గంటకు జిల్లా కాంగ్రెస్ భవనములద్ద ముగిసిన కైరీ మీట్ శ్రీ వరదారావెట్టి సూర్యనారాయణ గారి అధ్యక్షతను జిల్లా కాంగ్రెస్ యాత్ర మాస్యమున గొప్ప ఆవేశంగనపర జరిగినది.

సభలో జిల్లాకాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ గుడి మెట్ల గంగరాజు గారు శ్రీ మాలే వెంకట నారాయణగారు శ్రీ కిరిపల్లి సత్యనారాయణ గారు శ్రీ మదక అప్పలస్వామి వర్తకశాఖ సంఘ కార్యదర్శి శ్రీ చలుపాటి సత్యనారాయణ గారు శ్రీ రామ ప్రసాద్ గారులు ఉపన్యసిస్తూ మన మాతృభూమిని కమ్యూనిస్టు కైరా వలన సంక్షభించిన ప్రమాద పరిస్థితులను ప్రజలందరు ఒక్కటై ఎదిరించాలనియు అందుకు, ధన, కనక, విద్య, బాహాబాహి ద్వారా "రక్షణ నిధికై" తోడ్పడ గోరుచు ప్రతిపాదించినారు.

సభానంతరమున శ్రీ మాలే వెంకట నారాయణగారు మాట్లాడుచు స్థానిక కాంగ్రెస్ వారుచు చెప్పినట్లు పలి తముగా ఏలూరులోని వారాలు రక్షణ నిధికై యిచ్చిన యీదినుండి మొత్తము లను చదివి వినిపించిరి.

